# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



ఆదివారం 14 ఏప్రిల్ ,2024,పేజీలు 04


## గ్రామీణ వైద్యులు తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదు

**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు**



**మంచిర్యాల ప్రతినిధి,ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలోని గ్రామీణ వైద్యులు (ఆర్. ఎం. పి. & పి. ఎం. పి.) తమ పరిమితికి మించి వైద్య సేవలు అందించకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు, గ్రామీణ వైద్యులు అందించవలసిన సేవలపై జిల్లాలోని ఆర్. ఎం. పి. & పి. ఎం. పి. లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు తమ పరిధిలో వైద్య సేవలు అందించాలని, పరిమితికి మించిన వైద్యం చేయకూడదని తెలిపారు. గ్రామీణ వైద్యులు వైద్యం అందిస్తున్న కేంద్రంపై ప్రథమ చికిత్స కేంద్రం అని ఉండాలని, ఈ ప్రథమ చికిత్స కేంద్రంలో పడకలు ఉండకూడదని, ఎలాంటి నమూనా మందులు ఉండకూడదని, ఎలాంటి యాంటిబయాటిక్స్ వినియోగించకూడదని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత కారణంగా వడదెబ్బకు గురైన బాధితులకు ప్రథమ చికిత్స అందించి సమీప ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించే విధంగా



చర్యలు తీసుకోవాలని తెలిపారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలు, వడదెబ్బ బాధితులు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అత్యవసర సేవల నిమిత్తం 108 అంబులెన్స్ లను వినియోగించి ప్రభుత్వ ఆసుపత్రులకు మాత్రమే తరలించాలని, ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేయాలని తెలిపారు. వైద్యులు నిబంధనలు ఉల్లంఘించినట్లయితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు శివప్రతాప్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, తెలంగాణ ఆర్. ఎం. పి., పి. ఎం. పి. సంక్షేమ సంఘం, అనుభవ వైద్య సంఘం ప్రతినిధులు, జిల్లాలోని 18 మండలాల నుండి మారుమూల ప్రాంతాలలో పని చేస్తున్న 285 మంది గ్రామీణ వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అనుమతి లేని వెంచర్లు వేస్తూ, కాంప్లెక్స్ లు కట్టిన వారిలో ఎంతటి వారైనా చట్ట బద్ధంగా చర్యలు తీసుకుంటామని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలో అక్రమ కట్టడాలు, అక్రమ వెంచర్ల భాగోతన్ని అతి త్వరలో బయటపెడతం అన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ప్రయత్నం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా డిటిసిపి అనుమతులకు అనుగుణంగా ప్లాట్లు వేయాలని మున్సిపల్ అధికారులు కోరుతున్నారు అన్నారు. అలాగే కొత్తగా ఇళ్లు కడుతున్నవారు లైసెన్సెడ్ ఇంజనీర్ లు మున్సిపల్ శాఖకు ఆన్లైన్ లో చలాన్ కట్టడం ద్వారా అనుమతులు పొందవచ్చన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ కావాలి సంతోష్, కౌన్సిలర్లు కుర్మ శ్రీను, కిషోర్ నాయక్, నాయకులు జన్నరపు శంకర్, పరిమి సురేష్, అమనుల్ల ఖాన్, షబ్బీర్ పాషా , ఉన్నారు.



## అక్రమ వడ్డీ వ్యాపారస్థుల ఇళ్ళు, ఆఫీస్ లపై సోదాలు

**- పలువురిపై కేసుల నమోదు**
**- సంతకంలేని చెక్‌ల స్వాధీనం**



**కాగజ్ నగర్,13ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కె.సురేష్ కుమార్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆర్. ప్రభాకర్ రావు, కాగజ్ నగర్ డీఎస్పీ కరుణాకర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు ఐదు టీంలుగా ఏర్పడి అక్రమ వడ్డీ వ్యాపారస్థుల ఇళ్లు, ఆఫీస్ లపై శనివారం సోదాలు నిర్వహించినట్లు పట్టణ సీఐ టి.శంకరయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సాబీర్ , ఓల్డ్ కాలనీ , కాఘజనగర్ ఇంట్లో సోదాలు నిర్వహించగా ప్రామిసరీ నోట్స్ , నాన్ జ్యూడిషల బాండ్స్ , బ్లాంక్ చెక్స్ , నగదు 3,01,500/ దొరికినట్లు తెలిపారు.చిదిరాల రాజా శేఖర్, తాయిబా నగర్, కాఘజనగర్ ఇంట్లో లెనోవా టి 420 మోడల్, 205 మంది అప్పుతీసుకున్న పత్రాలు, నగదు 3,78,600/ లభించినట్లు సీఐ వెల్లడించారు.నేషనల్ టైలర్స్ దగ్గర ఓ వ్యాపారి ఇంట్లో సంతకం లేని చెక్స్ సంతకం గల చెక్స్- నాన్ జ్యూడిషి బాండ్స్ , కాళీ జ్యూడిషి బాండ్స్, బ్యాంకు పాస్ బుక్స్, ప్రామిసరీ నోట్స్, ప్రామిసరీ నోట్స్ రాయనివి, ఏటిఎం కార్డ్స్, గోల్డ్ , సెల్ ఫోన్స్, రెజిస్టర్స్, లభించినట్లు తెలిపారు.అక్రమమంగా అధిక వడ్డీలను అమాయక ప్రజల వద్ద నుండి వసూలు చేస్తూ, వారిని వేదిస్తుండటం వళ్ళ వీరిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## వాంకిడి టోల్ ప్లాజా చెక్ పోస్ట్ వద్ద రూ.లక్ష పదివేలు పట్టివేత



**వాంకిడి, ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్,**
మండలంలోని టోల్ ప్లాజా వద్ద ఉదయం వాహనాలు తనిఖీలు చేస్తుండగా సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ. లక్ష పది వేలు నగదును పట్టుకున్నట్లు వాంకిడి ఎస్సై సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర లోని రాజుర కి చెందిన గజనంద్ కారులో రాజురా వైపు నుండి మంచిర్యాల వెళుండగా అతని వద్ద నుంచి రూ. లక్ష పది వేలు (1,10,000/-) పట్టుకున్నామన్నారు. సరైన ఆధారాలు లేని కారణంగా నగదును సీజ్ చేసి ఎస్.ఎస్.టి టీం కు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో వాంకిడి సబ్ ఇన్స్పెక్టర్ రాములు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు.

## ఈ నెల 14న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సజీవన్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు సజీవన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బీజేపీ లోనే కొనసాగాలని నిర్ణయం

**- శనిగారపు శ్రవణ్ బెల్లంపల్లి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి.**



**బెల్లంపల్లి, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్:**

ఇటీవలే బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేసిన బెల్లంపల్లి మాజీ ప్రధాన కార్యదర్శి శనిగారపు శ్రావణ్ యొక్క రాజీనామాను ఆ పార్టీ జిల్లా అధిష్ఠానం ఆమోదించడం లేదని జిల్లా అధ్యక్షులు వేరేబెల్లి రఘునాథ్ తెలియచేశారు.పార్టీలలో చిన్న చిన్న మనస్పర్ధలు సహజం అని అవన్నీ పక్కన పెట్టి బీజేపీ పార్టీ జెండా కోసం కృషి చెయ్యాలని అన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో రాబోతున్న పార్లమెంట్ ఎలక్షన్స్‌లో బీజేపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయ్యాలని పార్టీలోఎలాంటి ఒడుదొడుగులు వున్న జిల్లా అధిష్టానానికి తెలియజేయాలని సూచించారు. ఈ సందర్బంగా శనిగారపు శ్రావణ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు రఘునాథ్ ప్రోత్సాహంతో బీజేపీ పార్టీ లోనే కొనసాగుతానని పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని అన్నారు.

## బెల్లంపల్లిలోని ఎస్టి లూయిస్ ఐటీఐ కలశాలపై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేయాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టీవీయువి), జాతీయ విద్యార్థి సమేక్య (జేవిఎస్) ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ఎస్టి లూయిస్ ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్బంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నటువంటి ఎస్టి లూయిస్ ఐటిఐ కళాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కళాశాలలో మౌలిక వసతులు లేకుండా నిర్వహిస్తున్నారని, ఎస్టి లూయిస్ ఐటిఐ కలశాలలో క్లాసు రూములు కూడా సరిగ్గా లేవని రేకుల షెడ్డులోనే పాఠాలు బోధిస్తున్నారని, కలశాలలో క్లాస్ రూములు సరిగ్గా లేకున్నా గాని కళాశాలను నడిపిస్తున్నారని, విద్యార్థులకు మాయమాటలు చెప్పి అధిక మొత్తంలో ఫీజు మొత్తం వసూలు చేస్తున్నారని అన్నారు. ఐటిఐ కలశాలలో కళాశాలలు మాత్రం ఒక ప్రిన్సిపాల్ రూమ్ నే మెయింటైన్ చేస్తూ క్లాస్ రూములు సరిగ్గా లేకున్న కూడా విద్యార్థులకు మాయమాటలు చెప్పి మేనేజ్మెంట్ రూపంలో అడ్మిషన్లు చేసి వేల రూపాయలు విద్యార్థుల దగ్గర నుంచి వసూలు చేస్తున్నారని, ఇది ఇలా ఉండగా ఐటిఐ కలశాలలో పాఠాలు చెప్పడానికి సరైన విద్యాబోధకులు లేకున్నా గాని పాటలు బోధిస్తున్నారని, ఐటీఐ కలశాలకు కావలసిన నిబంధనలు ఎలాంటివి పాటించడం లేదని అన్నారు. ఫైర్ సేఫ్టీ లేకుండా కళాశాల నడిపిస్తున్నారని, కలశాల మొత్తం కూడా చేత చెదారంతో నిండుక పోయి ఉందని దాని ద్వారా కలశాల ప్రాంగణంలోకి విశాసర్పాలు వచ్చే ప్రమాదం ఉందని తద్వారా విద్యార్థులకు జరగరానిది ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వయిస్తారని అన్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత ఐటిఐ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సంబంధిత ఎస్టి లూయిస్ ఐటిఐ కలశాల పై చర్యలు తీసుకోని, గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హరీష్, నరేష్, రాకేష్, ప్రసాద్,విష్ణు, తేజ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కులం పై తీవ్రవాఖ్యలు చేసిన

**- పెద్దపెల్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్**

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ కులం పై సంచలన ఆరోపణ చేసారు.శనివారం గోమాసే శ్రీనివాస్ నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గడ్డం వంశీ కులం గురించి మాట్లాడుతూ వంశీ తల్లి బ్రాహ్మణ కులంకు చెందిన స్త్రీ అని,అలాంటప్పుడు వంశీ దళితుడిగ చెప్పుకోవడం విడ్డూరమని



అన్నారు.వంశీ భార్య కూడా దళిత కులంకు చెందిన స్త్రీ కాదని,అలాంటి వంశీ, వెంకటస్వామి కుటుంబం తాము దళితులమని ఎలా చెప్పుకుంటారని అన్నారు.వివేక వెంకట స్వామి కుటుంబం తప్ప కాంగ్రెస్ కు పెద్దపల్లి పార్లమెంట్లో దళితులు ఎవరు కనపడలేదా అని ప్రశ్నించారు.తనకు పెద్దపెలి పార్లమెంట్ పరిధిలో ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి ఓర్వలేక వివేక్ స్వంత టీవీ ఛానల్ లో,పేపర్లలో అవాకులు చివాకులు పేలుతూ తన పై చెడు ప్రచారం చేస్తున్నారు మానుకోక పోతే వివేక్‌కు తాను గట్టి గుణపాఠం చెబుతానని అన్నారు.పార్లమెంట్ ఎన్నికలలో తాను బీజేపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలుపొందబోతన్నాననే భయం తోనే తన పై వివేక్ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. ఒకానొక దశలో బిజెపి నుండి తనను తప్పించాలని వివేక వెంకట స్వామి తీవ్రంగా ప్రయత్నం చేశారని కానీ బిజెపి అధిష్టానం తనకు సహకరించకపోవడంతో తనపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. పెద్దపెల్లి పార్లమెంట్ ను వివేక్ కుటుంబం తమ ఆస్తి లాగా భావించి ముగ్గురు పంచుకున్నారని అన్నారు.బెల్లంపెల్లి నియోజకవర్గం అన్నయ్య వినోద్ కు,చెన్నూరు నియోజకవర్గం వివేక్‌కు,పెద్దపల్లి పార్లమెంట్ వారి కొడుకు వంశీ పంచుకున్నారని, వివేక్ దళిత ద్రోహి అని, దళితులకు తీరని ద్రోహం చూస్తున్నారని అన్నారు.వివేక్ ఒక సామాజిక వ్యాపార వెత్త అని, తాను పార్లమెంట్ పరిధి లో చేసిన అభివృద్ధి ఏమి లేదని,తాను నియోజకవర్గ ప్రజలకు ఇపుడు అందుబాటులో ఉండరని, పార్ట్ టైం పొలిటిషన్‌గా మాత్రమే వ్యవహరిస్తూ హైదరాబాద్ కే పరిమితం అవుతారని ప్రజలు గ్రహించాలని కోరారు.పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి అయినా తనను గెలిపించి మోడీ గవర్నమెంట్ వచ్చే లాగా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.తాను ప్రజల కు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల పక్షంలో ఆలోచిస్తూ మోడీ ఆధ్వర్యంలోలో పెద్దపెల్లి పార్లమెంట్‌ను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమలో బీజేపీ నాయకురాలు శ్రీదేవి,ఏమాజీ,ఎమ్మెల్ఫ్ నాయకులు సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రేపు దళిత సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**నిర్మల్ ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్**

అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుద్ధ విహార్ నుండి ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వరకు రేపు ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ ఉంటుందని దళిత సంఘాల నాయకులు శనివారం తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి జయంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఉంటుందన్నారు.



## అసిఫాబాద్ పట్టణంలో టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- టీఎస్ యుటిఎఫ్ ఎల్లయ్య ఐక్య గురుకులాల రాష్ట్ర అధ్యక్షులు**




**ఆసిఫాబాద్ ప్రతినిధి 13 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం టీఎస్ యూటీఎఫ్ తోనే సాధ్యం – దూలం యెల్లయ్య, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ ఐక్య గురుకులాల టీఎస్ యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం టిఎస్ యూటీఎఫ్ ఐక్య గురుకులాల రాష్ట్ర అధ్యక్షులు దూలం ఎల్లయ్య టీఎస్ యూటీఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీఎస్‌యూటీఎఫ్ ప్రాంతాలు, యాజమాన్యాలు, క్యాడర్లు, కులాలు, మతాల అంతరాలను అధిగమించి రాష్ట్రంలోని ఉపాధ్యాయులం దరికీ ఒకే సంఘం ఉండాలనే ఆశయంతో చారిత్రక అవసరంగా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) లక్ష్యాలు, ఆశయాల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్ పురోగమిస్తున్నదని గుర్తు చేశారు. హక్కులు బాధ్యతలు ఉద్యమ నేత్రాలుగా, అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో దశాబ్దకాలంగా సేవలందిస్తూ ఉపాధ్యాయుల మన్ననలు పొందుతూ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నదని చెప్పారు. వివిధ యాజమాన్యాల ఉపాధ్యాయుల సమస్యలపై సెక్టార్ వారీగా విభాగాలను ఏర్పాటు చేసి ఆయా ఉపాధ్యాయులను సంఘటితం చేసి ఉద్యమాలు నిర్వహించి కొన్ని ఫలితాలను సాధించింది. అఖిల భారత ఉపాధ్యాయ ఉద్యమంలో సైతం టీఎస్‌యూటీఎఫ్ క్రియాశీలకపాత్ర పోషిస్తున్నది. సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేస్తూ, సైద్ధాంతిక నిబద్ధతను పెంపొందించుకుంటూ ఈ ప్రస్థానాన్ని కొనసాగించడానికి టీఎస్‌యూటీఎఫ్ కార్యకర్తలందరూ పునరంకితమౌతున్నారని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హేమంత్ షిండే, కోశాధికారి టి. రమేష్, జిల్లా నాయకులు ఊషన్న, కోట తిరుపతి, సింగతి ఉపేందర్, నరేందర్, దేవాజి, శ్రీనివాస్, బ్రహ్మాచారి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై

### ఆర్టీసీ వారి సౌజన్యంతో అవగాహన సదస్సు

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్ మండలం గొల్లమాడ గ్రామములో ఆర్టీసీ వారు సమయ పాలన ఆర్టీసీ కలిపిస్తున్న పథకాల గురించి గ్రామములో ప్రయాణికులు ఆర్టీసీ పైన చూపుతున్న ఆధారణ గురించి గ్రామ సభ ఏర్పాటు చేసి మాట్లాడడం జరిగింది.కొద్ది రోజుల క్రితం నుండి మీ గొల్లమాడ బస్సుకు కూడా జి.పి.ఎస్.సిస్టమ్ ఏర్పాటు చేశామని మీ బస్సు ఇప్పుడు ఎక్కడుందో తెలుసు కోవచ్చని ఎంత సేపట్లో మన గ్రామానికి బస్సు వస్తుందని తెలుసు కోవచ్చని గ్రామములో అందరు మీ అన్ రైడ్ ఫోన్లో గమ్యం ఆప్ వేసుకోవాలని ఆర్టీసీ సూపర్ వైజర్ ఎల్. నర్సయ్య సూచించారు. ఎదుటి వాహనాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని అజాగ్రత్తగా,అప్రమత్తంగా వాహనాలు నడిపి ప్రాణాలపైకి తెచ్చేకోవద్దని,వాహనాల పై వెళ్తే ఇంటికి వచ్చేవరకు మన కుటుంబ సభ్యులు ఎదిరిచూస్తారు.వారు మనపై కన్న కలలను వమ్ము చేయొద్దని రోడ్డు నియమ నిబంధనలు పాటించని సూచించారు.కార్యక్రమములో వి.డి. సి.సభ్యులు గ్రామప్రజలు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



## అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం

### -రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ ప్రభాకర్ గడపాలే



**భైంసా,ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్**

రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రిటైర్డ్ డిప్యూటి కలెక్టర్ ప్రభాకర్ గడపాలే అన్నారు. నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని కుంసర గ్రామంలో ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే ఆధ్వర్యంలో బోధిసత్వ బాబాసాహెబ్ డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 133 వ జయంతిని పురస్కరించుకొని ఇటీవల ఆయన జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ముందుగా మహాత్మా గౌతమ బుద్ధుని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన రచించిన భారత రాజ్యాంగం, జీవిత చరిత్ర ఎంతో ఉన్నతమైనవని ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. గెలుపొందిన విద్యార్థులు మనీష ,రాజేష్ ,వారికి శనివారం సిద్ధార్థ్ నగర్ లోని లుంబిని బుద్ధ విహార్ లో జ్ఞాపిక, ధ్రువపత్రాలను ప్రభాకర్ గడపాలే అందజేశారు. అనంతరం విద్యార్థులకు డా.బిఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.డి. రాష్ట్ర ఉపా ధ్యక్షులు నారాయణ్ వాగ్మారే, బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు రమేష్ బాబు వాగ్మారే,రాంచందర్ జంగమే , బిఎస్ఐ భైంసా అధ్యక్షులు ప్రసంజీత్ హేమ్లే, శంకర్ చంద్రే ,అడ్వకేట్ ప్రసన్నజీత్ అగ్రే ,గంగాధర్ దగ్దే,విట్టల్ బిరదే,పాండురంగ్ జాదవ్,ఆకాష్ దగ్దే, విట్టల్ చంద్రే , బౌద్ధ ఉపాసిక, ఉపాసకులు మరియు మాజీ శ్రామినర్, బౌద్ధాచార్యులు, కేంద్రీయ శిక్షకులు, జిల్లా, మండల కమిటీ సభ్యులు ,బౌద్ధ దమ్మ అభిమానులు, సమస్త బౌద్ధ, అంబేద్కర్ సంఘాల నాయకులు,ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్,పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలకు హాజరైన డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే శ్రీహరి రావు మామడ మండల దిమ్మదుర్తి లో గత ఐదు రోజులుగా జరుగుతున్న రేణుక ఎల్లమ్మ ఉత్సవాలకు హాజరయ్యారు .దిమ్మదుర్తి గ్రామంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఉత్సవాలు ఐదు రోజులుగా జరుగుతున్నాయి.ఈ కార్యక్రమానికి హాజరైన శ్రీహరి రావు మాట్లాడుతూ భక్తుల ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ అనుగ్రహం అందరికీ అందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగ శ్రీహరి రావు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం శ్రీహరి రావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ గీత పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు, గౌడ సంఘం సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

**బెల్లంపల్లి, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్నికల కార్యాలయం బెల్లంపల్లి పట్టణంలో ఈరోజు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెర్రబెల్లి రఘునాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో వారానికి ఒకసారి బెల్లంపల్లికి వచ్చి వెళ్లే ఎమ్మెల్యేని గెలిపించుకున్న బెల్లంపల్లి ప్రజలు మళ్లీ అదే కుటుంబం నుండి నెలకు ఒకసారి బెల్లంపల్లికి వచ్చి వెళ్లే పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి



అవసరమా అని ఒకసారి బెల్లంపల్లి ప్రజలు ఆలోచించాలి అని అన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ మరియు మండలాలకు సంబంధించిన సుమారు 50. మంది మహిళలు మరియు యువకులకు జిల్లా అధ్యక్షులు రఘునాథ వెరబెల్లి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ మరియు మండలాలకు సంబంధించిన సుమారు 50. మంది మహిళలు మరియు యువకులకు జిల్లా అధ్యక్షులు రఘునాథ వెరబెల్లి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ ప్రభారి అన్నపూర్ణ, సుదర్శన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజనీష్ జైన్, పట్టి వెంకట కృష్ణ, దుర్గం అశోక్, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం మరియు మండలాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో బూత్ కమిటీల సమీక్ష సమావేశం

### - బోథ్ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్

**నేరడిగొండ ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్**

జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా శనివారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల బూత్ సమావేశం బోథ్ నియోజకవర్గం ఇన్చార్జి ఆడే గజేందర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ స్థానాన్ని కచ్చితంగా గెలిపించాలని నాయకులను కోరారు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరు పార్టీ జెండాను తన భుజస్కందాలపై మోస్తూ గెలిపించి తీరాలని కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి ఏ ప్రఫుల్ చంద్రరెడ్డి సంజీవ్ ఆడే వసంత్ బద్దం పోతారెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## ముధోల్‌లో పోలీసుల కవాతు



**ముధోల్,13ఏప్రిల్,సూర్య. మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్‌లో శనివారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. కవాతులో భైంసా ఏఎస్పి కాంతిలాల్ పాటిల్, సిఆర్పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు. మే నెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కొత్త బస్టాండ్, గాంధీ చౌక్, పాత బస్టాండ్, మజీద్ చౌక్, తహసిల్దార్ రోడ్, బ్రాహ్మణ గల్లి, పాత బస్టాండ్ మీదుగా సాగింది. కవాతులో ముధోల్ సీఐ జి. మల్లేష్, ఎస్సై సాయి కిరణ్, సిఆర్పిఎఫ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థి

**కడం,ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్**

రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, గౌతమ బుద్ధుడు, చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలనీ ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు..శనివారం కడం మండలంలోని కొత్తమద్దిపడగ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, గౌతమ బుద్ధుడు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్, బుద్ధుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆ మహనీయుడి సిద్ధాంతాలను, ఆలోచనలను నిత్య జీవితంలో పాటించినప్పుడే అదే ఆ మహనీయునికి మన మిచ్చే బహుమానమని అన్నారు.ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు



చదువుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఆ మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలన్నారు.. అనంతరం పాండ్వాపూర్ వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న వారి వద్దకు వెళ్లి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రోజువారీ కూలీ 400 వరకు పెంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్ట శ్యామ్, మాజీ సర్పంచులు,జడ రాజమణి,ప్రవీణ్,కడెం, ఖానాపూర్ మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్,దయానంద్,జిల్లా యువజన అధ్యక్షుడు సతీష్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు దుర్గాభవాని,ఆకులలచ్చన్న,కాంగ్రెస్‌పార్టీ నాయకులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**కడెం,ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా లిక్కర్ నిల్వ ఉంచి విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని కడెం ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం మధ్యాహ్నం కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలో ఓ కిరాణా షాపులో అక్రమంగా నిలువ ఉంచిన 20వేల రూపాయల విలువగల 32 లీటర్ల వివిధ కంపెనీలకు చెందిన లిక్కర్ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి మాట్లాడుతూ అక్రమంగా లిక్కర్ నిలువ చేసుకొని విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీల్లో కడెం పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పేద కుటుంబాలకు మిత్ర బృందం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్.**





గత కొంతకాలంగా ఆర్థికంగా, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సానుభూతిగా మందమర్రి పట్టణ మిత్ర బృందం ఆర్థిక సాయం అందజేసి వారికి బాసటగా నిలిచారు. మందమర్రి పట్టణంలోని మూడవ జోన్ లో నివాసముంటున్న మేకల శ్రీనివాస్, ఠాగూర్ ప్రతాప్ సింగ్, కలువల శ్రీనివాసులు గత కొంతకాలంగా ఆర్థిక సమస్యలతో పాటు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న పట్టణ మిత్ర బృందం శనివారం వారి గృహాలకు వెళ్లి పరామర్శించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. అంతేగాక ముున్ముందు రోజుల్లో వారికి ఎలాంటి సహాయం చేసేందుకైనా సిద్ధమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## భారత చరిత్రలో చీకటి రోజుగా మిగిలిన జలియన్ వాలాబాగ్ ఊచకోత

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్.**

నాటి వలస పాలకుల దుశ్చర్యకు వందలాదిమంది అమాయక ప్రజానీకం ప్రాణాలను పోగొట్టుకున్నారు, భారత జాతీయ ఉద్యమ చరిత్రలో అత్యంత దురదృష్టకర హేయమైన సంఘటనగా జలియన్ వాలాబాగ్ దురాగతం నిలిచిపోయింది. ఈ సందర్భంగా శనివారం జలియన్ వాలాబాగ్ సంఘటనలో మృతి చెందిన మృతులకు మందమర్రి పట్టణానికి చెందిన మాజీ ఆర్మీ జవాన్ రాజేష్ పిహ్వాల్ ఆయన సతీమణి రాణి పిహ్వాల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంజాబీలకు ఎంతో ముఖ్యమైన వైశాకి పర్వదిన వేడుకలు 1919 ఏప్రిల్ 13 న అమృత్ సర్ పట్టణంలోని జలియన్ వాలాబాగ్ తోటలో వైశాఖ పర్వదినాన స్వతంత్ర ఉద్యమంపై సమావేశమై రౌలత్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ జాతీయోద్యమ నేతలు సైతం పాల్గొని నిరసనలు తెలిపారని, ఈ క్రమంలో తోటలోకి చొరబడి నిరాయుధులైన జనంపై జనరల్ డయ్యర్ సారాధ్యంలోని బ్రిటిష్ సైనికులు విచక్షణారహితంగా కాల్పులకు తెగపడ్డారని, మొత్తం 50 మంది సైనికులు పదినిమిషాల పాటు 1650 రౌండ్ల కాల్పులు జరిపి నరమేధానికి పాల్పడ్డారు. అప్పటి ఆంగ్ల ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ దుర్ఘటనలో 379 మంది మరణించారని తెలిపారు. ఇతర గణాంకాల ప్రకారం వెయ్యి మందికి పైగా మరణించగా 2000 మంది పైగా గాయపడ్డారని వివరించారు. దేశానికి స్వతంత్రం సాధించాలని ఎంతోమంది మహానుభావులు తమ మానప్రాణాలను లెక్కచేయకుండా నిర్బంధాలకు ఎదురెళ్లి పోరాటం చేశారని, దేశం స్వతంత్ర ఉద్యమ సంగ్రామం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఈ ఉదంతం చరిత్రలో ఓ విషాద దినంగా చీకటి రోజుగా మిగిలిపోయిందని తెలిపారు.



## అంధత్వంలో నిఘా నేత్రాలు

**ముధోల్,ఏప్రిల్ 13,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రధాన కూడల్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు గత కొన్ని రోజులుగా పనిచేయక



అంధత్వంగా మారాయి.నేరాలను నియంత్రించే ధేయంతో ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని పోలీసులు గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాటి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు.నేరస్థులను పట్టుకోవడంలో వీటి పాత్ర ఎంతో పోలీసులకు స్పష్టంగా తెలుసు. మండల కేంద్రంలో ఉన్న దాదాపు 30 సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటి అవష్యకత అటు పోలీసులకు, ఇటు ప్రజలకు ఎంతున్న వీటిని రిపేర్ చేయడంలో జాప్యం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలున్న నేపథ్యంలో రానున్న రెండు నెలలు శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులకు మరింత కీలకం అందుకు వారికీ సీసీ కెమెరాలు సక్రమంగా నడవడం ఎంతైనా అవసరం. ఇప్పటికైనా పని చేయని సీసీ కెమెరాలను గుర్తించి యుద్ధ ప్రాతిపదకన రిపేర్ చేసి అనునిత్యం నిఘా ఉండేటట్లు చూస్తారని స్థానికులు ఆశిస్తున్నారు.

## ఆర్ఎంపీల సమస్యలను పరిష్కరించాలని మంత్రికి వినతి పత్రం



**బెల్లంపల్లి టౌన్ ఏప్రిల్ 13 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి మండల ఆర్.ఎం.పి,పి.ఎం.పి.వైద్యుల బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో పాత బెల్లంపెల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎక్స్ జెడ్పిటిసి కారుకూరి రామచందర్ ఇంటికి తేనేటి విందుకు విచ్చేసిన తెలంగాణ ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి ఆర్.ఎం.పీ, పీ.ఎం.పీల పలు సమస్యల పైన కారుకూరి రాంచందర్ చేతుల మీదుగా వినతి పత్రం అందజేసినారు.ఈ వినతి పత్రంపై సానుకూలంగా స్పందించి మీ సమస్యలకు పరిష్కారం చూపుదామని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమంలో బత్తుల రవి, రాజేశ్వర్ రెడ్డి ,బ్రహ్మానందం ,అజీజ్, రాజేశం, మైదం రవీందర్, వడ్లకొండ దశరథం.ముసం శ్రీనివాస్.పోలు శ్రీనివాస్, నల్ల రవీందర్, ఆడెపు వెంకటేశం, కే,బి. రాజు తదితర ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు పాల్గొన్నారు.

## 33/11 కె.వి ఫీడర్ పనులను పరిశీలించిన ఎస్ఈ చౌహాన్ జీవంతరావు

**సోన్, ఏప్రిల్ 13 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని 33/11 కె.వి సోన్ ఫీడర్ పనులను శనివారం ఎస్ ఈ చౌహాన్ జీవంతరావు పరిశీలించారు.33 కెవి సోన్ ఫీడర్ నిర్మాణం జరిగి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కొత్త కండక్టర్ మార్చడం,కొత్తగా మిడిల్ పోల్ వేయడం పనులను పరిశీలించి, ఫీడర్ కు సంబంధించిన పనుల నిర్మాణం పకడ్బందీగా చేయాలని సూచించారు.రాబోయే 60 సంవత్సరాలకు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈయన వెంట డిఈ నాగరాజు, ఏడి రవి, ఏ ఈ శ్రీనివాస్ ఉన్నారు.



## ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా ప్రతి సభ్యుడు కృషి చేయాలి

### - టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.చక్రపాణి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈరోజు బెల్లంపల్లిలోని జన విజ్ఞాన వేదిక ఆఫీస్ వద్ద టీఎస్ యుటిఎఫ్ బెల్లంపల్లి డివిజన్ లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా సీనియర్ నాయకులు జి ప్రకాష్ పతకావిష్కరణ చేసి నాయకులకు కార్యకర్తలకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చక్రపాణి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగా పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా సంఘం దినదినాభివృద్ధి చెందుతుంది..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఉపాధ్యాయ మరియు ప్రజా వ్యతిరేక విధానాలు ఉన్నట్లయితే వెంటనే ఖండిస్తూ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి అనేక పోరాటాలు చేసి సమస్య పరిష్కారంలో అగ్రగామి సంఘంగా ఉందని తెలియజేశారు అంతేకాకుండా ఐక్య ఉద్యమాలకు ప్రాధాన్యతనిస్తూ కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో అలుపెరుగని పోరాటం చేస్తున్న సంఘం టీఎస్ యుటిఎఫ్. ఒక సామాజిక స్పృహ కలిగిన సంఘముగా కరోనా సమయంలో పెద కుటుంబాలకు, వరద బాధితులకు సహాయం మరియు అనేకమంది ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయాన్ని అందించడంలోనూ విరాళాలు సేకరించి అనేక సామాజిక సహాయ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ప్రజలతో సమాజంతో మమేకం అవుతున్నా గొప్ప సంఘం అని తెలియజేశారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా టీఎస్ యూటీఎఫ్ ఎప్పుడు కూడా ఉపాధ్యాయుల పక్షమేనని కాబట్టే ఈరోజు సంఘం ఉపాధ్యాయులకు నమ్మకాన్నిస్తూ అభివృద్ధి పథంలో నడుస్తుందని తెలియజేశారు. అధ్యయనం అధ్యాపనం సామాజిక స్పృహ అనే నినాదంతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ప్రతి యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటూనే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో కృషి చేస్తూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనందంగా స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శిలు భబిత, దేవదాస్ జిల్లా ఆడిడ్ కమిటీ కన్వీనర్ రవికుమార్ వివిధ మండల బాధ్యులు రమేష్ ,చక్రవర్తి, నాగరాజు ,సతీష్, స్వర్ణలత, సునీత , సుజాత, సునంద దేవి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు వాహనం తనిఖీ

**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 13, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా పరిధిలోని నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ ను పోలీసులు పకడ్బందీగా అమలు చేస్తున్నారు. నిర్మల్ డీసీసీ అధ్యక్షులు కూచి శ్రీహరిరావు వాహనాన్ని ఖానాపూర్ ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు తనిఖీలు చేశారు. పోలీసులకు ఆయన పూర్తిగా సహకరించారు.

